ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

యధార్థ చరిత్రకు అక్షర రూపం - షికారీలు

వ్యాసకర్త:
పేరిశెట్ల శ్రీవేంకట శివకుమార్
పరిశోధకుడు
కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం
మైసూరు - 570 006
చరవాణి: 9866793210
mail:sivakumarperisetla@gmail.com

మార్గదర్శకులు:
ఆచార్య యం. రామనాథం నాయుడు
తెలుగుశాఖ అధ్యక్షులు, డీన్ అకడమిక్
కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం
మైసూరు - 570 006

Received: 18/07/2026
Article Accepted: 18/08/2026
Published Online: 20/08/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.3.140

సారాంశం (Abstract):

షికారీలు సంచార ఆటవికజాతికి చెందిన గిరిజనులు. ప్రధానంగా వీరు ఉత్తర-వాయువ్య భారతదేశానికి చెందిన వేటగాళ్లు. వీరికి వేల సంవత్సరాల పౌరాణిక, ఇతిహాస, చారిత్రక ఘనత ఉంది. సంచారజాతిగా రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలు, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలలోని కొన్ని జిల్లాలలో వీరు జీవిస్తుండేవారు. అక్కడనుండి వీరి ప్రస్థానం మొదలై దాదాపు ఐదారు వందల సంవత్సరాలుగా సాగుతూ, నేడు దక్షిణ భారతదేశమంతటా వ్యాపించి, వివిధ ప్రాంతీయ సంస్కృతులతో మమేకమై తమ మనుగడ సాగిస్తున్నారు. రైల్వే వ్యవస్థ వేళ్ళూనుకోవడంతో షికారీల వ్యాప్తి దాదాపు 175 ఏళ్లకు పైగా ఉత్తర, దక్షిణ భారతదేశంలోని ప్రతి జిల్లాలోనూ కనిపిస్తుంది. నా ఈ పరిశోధనా పత్రం షికారీల ఉనికి, సంస్కృతి, వారు మాట్లాడుకునే భాషని సమగ్రంగా చర్చిస్తుంది.

కీలక అంశాలు (Key notes): షికారీలు అని పిలువబడే ఈ వాఘ్రివాలాల పుట్టుపూర్వోత్తరాలు, సంస్కృతి, భాషావిశేషాలు, వివిధ భాషల మేళవింపులను ఈ వ్యాసం సమీక్షిస్తుంది.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ముందుమాట:

ఒకప్పుడు వేటగాళ్ళుగా, రాజసైనికులుగా జీవించి, నేడు నిరాధారులై వీధిబతుకులు గడుపుతున్న సంచారజాతి అయిన 'షికారీలు' అనబడే ఓ నిర్భాగ్యజీవుల నడుస్తున్న యధార్థ చరిత్రకు అక్షరరూపమే ఈ వ్యాసం.

1) వాఘ్రివాలాలు:

రాజస్థాన్ లోని మేవాడ్ సంస్థానాధిపతి అయిన మహారాణా ప్రతాప్ సింగ్ పరిపాలిస్తున్న రోజులలో వీరి ధైర్య సాహసాలు, శరీర సౌష్టవం, విశ్వాసపాత్రత మొదలైన లక్షణాలను గమనించి వీరి స్త్రీ, పురుషుల్ని చేరదీసి యుద్ధ విద్యలు, సైనిక శిక్షణ మొదలైన అంశాలను నేర్పించి తన సైన్యంలో చేర్చుకున్నాడు.

వీరి మహిళలు అంతఃపుర రక్షకులుగా, యువరాణులు, మహారాణుల అంగరక్షకులుగా కూడా ఉండేవారు. కనుకనే వీరు నేటికీ రాజసంతో తాము మహారాణా ప్రతాప్ సింగ్ వారసులమని కొందరు, ఛత్రపతి శివాజీ వారసులమని మరికొందరు చెప్పుకుంటూ ఉంటారు. వీరి పేర్ల చివర సింగ్ అనే పదం ఉండటం కూడా ఈ వాదాన్ని సమర్థిస్తూ ఉంటుంది.

2) మహా రాణాప్రతాప్ సింగ్ ఆస్థానంలో:

రాజ సైనికులుగా, అంగరక్షకులుగా, వేగులుగా, అంతపుర సంరక్షకులుగా వీరి స్త్రీ, పురుషులు విశేషమైన ధైర్య సాహసాలతో గౌరవప్రదమైన జీవితాన్ని ఆరోజులలో గడిపారు. విదేశీ దండయాత్రలు, స్వదేశీ అంతఃకలహాలతో సా.శ. 1550 సంవత్సరాలలో మహా రాణాప్రతాప్ సింగ్ పాలన అంతమవడంతో రాజభక్తులైన షికారీలను శత్రుసేనలు తరిమి వేశాయి. నిరాధారులైన వీరు అడవుల పాలై దాదాపు 100 సంవత్సరాలు పైచిలుకు కొండ కోనలనే జీవనాధారంగా, వేటను ప్రధాన వృత్తిగా నమ్ముకొని, సంచార జీవనం చేస్తూ, గుజరాత్, మహారాష్ట్ర ప్రాంతాలకు విస్తరించారు.

ధైర్యసాహసాలు, గుండె దిటవుకు మారుపేరైన వీరు పులి పిల్లలను సైతం ప్రాణాలతో పట్టుకొచ్చి పెంచుకునే వారు. కనుకనే వీరికి 'వాఘ్రివాలా'లు అనే సార్థక నామం నిలిచింది. సంస్కృతంలో వ్యాఘ్రం అంటే పులి అని అర్థం ఉన్నందున పులిబిడ్డలుగా వీరు చరిత్రకెక్కారు.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

3) ఛత్రపతి శివాజీ గెరిల్లా వీరులు:

అలా దాదాపు సాధారణ శకం 1600 సంవత్సరాల వరకు సంచారం చేస్తూ వేటనే నమ్ముకుని వీరు జీవించసాగారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా సామ్రాజ్య స్థాపనతో సైనిక శక్తిని విస్తృతపరచదలచి దేశంలోని గిరిజన వీరుల్ని, యోధుల్ని సమీకరించ ప్రారంభించిన సందర్భంలో వాఘ్రివాలాల ధైర్యసాహసాలు, గత చరిత్రను గుర్తించి వీరికి ప్రత్యేక శిక్షణనిచ్చి, గెరిల్లా వీరులుగా తీర్చిదిద్దాడు. తన అంతరంగ అంగరక్షకులుగా నియమించు కున్నాడు. యువరాజులకు పులి పిల్లలను కానుకలుగా తెచ్చి ఇచ్చిన షికారీలుగా నిరూపించుకున్నారు. ఛత్రపతి శివాజీ చేసిన అనేక యుద్ధాలలో షికారీ వీరులు సైనికులుగా అనేక విజయాలను సాధించి పెట్టారు. వాయువ్య భారతదేశంలోని రాజస్థాన్ లో వీరిని వాఘ్రివాలాలని, గుజరాత్, మహారాష్ట్రలలో పార్థీలని పిలుస్తారు.

4) దక్షిణాదికి వ్యాప్తి:

మరాఠా సామ్రాజ్య పతనానంతరం షికారీల బ్రతుకు మళ్లీ మొదటికొచ్చింది. రాజాస్థానాలు దూరమై అడవుల పాలయ్యారు. అలా సంచారం చేస్తూ ఉత్తర భారతదేశం నుండి క్రమంగా దక్షిణాది వైపుకు వ్యాపించారు. మహారాష్ట్ర నుండి కర్ణాటకలోని బీదర్, గుల్బర్గా మీదుగా గుంపులు గుంపులుగా విడిపోయి వేటాడుకుంటూ కొందరు తెలంగాణ వైపు సాగిపోయి, చిన్న చిన్న దొంగతనాలు చేసుకొని పొట్ట పోసుకుంటూ, 'సంతముచ్చులు' అనే పేరుతో పిలువ బడ్డారు. మరికొందరు కర్ణాటకలోని దక్షిణ ప్రాంతాలైన శివమొగ్గ, మైసూరు, హుణసూరు మొదలైన ప్రదేశాలలో అటవీ ప్రాంతాలకు వ్యాపించి జీవించసాగారు. కన్నడ సీమలోని హంపి, బళ్ళారి, కుంప్లి, బెంగళూరు నగర శివార్లు మొదలైన చోట్ల కూడా వీరు కుదురుకున్నారు. బళ్లారి మీదుగా ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాలకు వ్యాపించి, అక్కడనుండి కోస్తాంధ్రలోని అన్ని జిల్లాలలోనూ అడుగుపెట్టారు.

కర్ణాటక నుండి హోసూర్ మీదుగా తమిళనాడులోని ప్రధాన ప్రాంతాలన్నిటికీ వీరు చేరుకున్నారు. అలా దాదాపు దక్షిణ భారతదేశమంతటా నేడు వ్యాపించి వివిధ పేర్లతో పిలువబడుతున్నారు. కర్ణాటకలో వీరు హక్కిపిక్కిలు, నీర్ షికారీలు అని పిలవబడుతున్నారు. మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులలో వీరిని 'సంతముచ్చులు' అని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో వీరిని నక్కలోళ్లు, పిట్టలోళ్ళు, పూసలోళ్ళు, గువ్వలోళ్ళు, ఎద్దుమొరుగు వేటగాళ్లు, నీర్ షికారీలు

అని అనేక పేర్లతో పిలుస్తున్నారు. ఇక తమిళనాడులో వీరిని నరికారన్, కురివికాన్, ఊసికారన్ మొదలైన పేర్లతో పిలుస్తారు. ఈ విధంగా పిలవబడుతున్న వీరంతా షికారీలు అనబడే వాఘ్రివాలాలుగా గుర్తించబడ్డారు.

హిందీ భాషా పదమైన షికార్ = వేట నుండి షికారి అనే పదం పుట్టింది. దీనిని ఇంగ్లీషులో హంటింగ్ అంటారు. కొన్ని సందర్భాలలో షికారు అంటే సరదాగా బయటకు వెళ్ళడం, కాలక్షేపం చేస్తూ తిరగడాన్ని షికార్ అంటారు. దీన్ని ఆంగ్లంలో స్ట్రోలింగ్ లేదా ఔటింగ్ అని కూడా అంటారు. మరో అర్థంలో షికార్ అంటే హిందీలో విశ్రాంతి స్థలం, వేటాడే స్థలం అని కూడా ఉంది. నేపాలీ భాషలో కూడా షికార్ అనే పదానికి వేట అనే అర్థం ఉంది. దీనినే దేవనాగరి లిపిలో జంతువులు, పక్షులను వేటాడుట అనే అర్థంలో ఉపయోగిస్తారు. షికారీలను మొదట ఈ పేరుతో పిలిచిన వారు ఆంగ్లేయులేనని ప్రముఖ పరిశోధకురాలు గిరిజన, నేరస్థ జాతులపై విశేషమైన పరిశోధన సాగించిన ప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి వకుళాభరణం లలిత గారు అభిప్రాయపడ్డారు. వీరు మాట్లాడే భాషని ఇండో-ఆర్యన్ భాషా కుటుంబానికి చెందిన వాఘ్రిబోలీగా భాషావేత్తలు నిర్ధారించారు.

5) షికారీల మతం:

షికారీలు హిందూ మతావలంబీకులేనని నిర్ద్వంద్వంగా చెప్పవచ్చు. వీరి కట్టు-బొట్టు, వేష-భాషలు, సంస్కృతి, సంప్రదాయాలు క్షుణ్ణంగా పరిశీలించినట్లయితే హిందూ మతానికి సంబంధించిన అనేక ఆచారాలు వీరు పాటిస్తున్నట్లు తేటతెల్లమవుతాయి. శతాబ్దాల తరబడిగా భక్తి శ్రద్ధలతో గోమాతను పూజించడం వీరి ఆచారం. కాళీమాత, దుర్గాభవాని, పార్వతీ మాత, షికారీదేవి మొదలైన శక్తిదేవతలు, గ్రామదేవతలను వీరు పూజిస్తారు. ఓం శక్తిమాల ధరిస్తారు. ప్రతి షికారీ జేబులో అమ్మవారి ఫోటోలను ఉంచుకుంటారు. తమ ఇళ్ళను ఆవు పేడతో అలికి, ముగ్గులు పెట్టుకుంటారు. హిందూ పర్వదినాలైన హోళీ, సంక్రాంతి, దీపావళి, దసరా, ఉగాదిలను వైభవంగా జరుపుకుంటారు. స్త్రీ, పురుషులు నుదుటిపై తిలక ధారణ చేయడం, విభూది, చందనం ధరించటం వీరి ఆచారం. మహిళలు కాళ్లకు మెట్టెలు ధరించడం సంప్రదాయం. మంత్ర తంత్రాలతో కూడిన కార్యక్రమాలు లేకపోయినా వీరి వివాహాలు తమ సొంత తెగలోని పూజారి చేతుల మీదుగా తెగ నాయకుని సమక్షంలో జరుగుతాయి. వీరి కర్మక్రతువులు, జన్మదినాలు, బారసాల, సమర్త మొదలైన కార్యక్రమాలన్నీ హిందూ సంప్రదాయాలను అనుసరించడం గమనించవచ్చు. ప్రతి వాఘ్రిబోలీ

కుటుంబంలో విధిగా వెండితో చేయబడిన దేవతా విగ్రహాలు భద్రపరచబడి ఉండడం వీరు హిందువులేనన్న వాదానికి అత్యంత బలాన్ని చేకూర్చుతుంది. మాంగల్య ధారణ విషయంలో వీరు నల్లపూసలను మెడలో ధరించడం వీరి సంప్రదాయం. ఇలాంటి అనేక హిందూ ఆచార వ్యవహారాలను వీరు శతాబ్దాలుగా ఆచరిస్తూ ఉన్నారు. తిరువణ్ణామలై, తిరుమల వెంకన్న, శ్రీశైలం మల్లన్నలకు మొక్కులు కూడా తీర్చుకుంటారు.

హిందూ సమాజం వీరిని చిన్నచూపు చూడడంతో ఇటీవల కాలంలో మతమార్పిడుల ప్రభావంతో అక్కడక్కడ కొద్దిమంది క్రైస్తవ మతం స్వీకరిస్తున్నట్లు కూడా తెలుస్తుంది. ముస్లిం పాలనలో అనేకులు మతమార్పిడి చెందిన వారు నేడు 'మీర్ షికారీలు' అని పిలవబడుతుండటం గమనించవచ్చు.

6) వాఘ్రిబోలీ భాష:

షికారీలకు పూర్వ నామం వాఘ్రివాలాలు. పులులు, చిరుతలు, సింహాలను కూడా వేటాడిన ఆటవిక జాతి కనుక వీరిని నాటి నాగరికత సమాజం వాఘ్రివాలాలు అని పిలిచింది. వాఘ్ + అరి = వాఘ్రి అనే సంస్కృత పదం నుండి పులుల వేటగాడు అనే అర్థంలో ఈ పేరు ప్రయోగించబడింది. నేటికీ షికారీలు తమలో తాము పురుషుల్ని 'వాఘ్రి' అని పిలుచుకుంటున్నారు. వాఘ్రీలు మాట్లాడుకునే భాష కనుక దీనిని 'వాఘ్రిబోలీ' అంటున్నారు.

వాఘ్రిబోలీ ఇండో-ఆర్యన్ భాషా కుటుంబానికి చెందిన లిపిలేని మౌఖిక ఆటవిక భాష. ఇందులో ప్రధానంగా సంస్కృతం, ప్రాకృతం, హిందీ, ఉర్దూ, పార్సీ, గుజరాతీ, రాజస్థానీ, మరాఠీ, తమిళ్, కన్నడ, తెలుగు పదాలు కలగలసి ఉంటాయి. సంస్కృతం అపభ్రంశ రూపంలో ఈ భాషలో విరివిగా దర్శనమిస్తుంది. అలాగే ఇతర ఉత్తరాది భాషలు కూడా అధికంగా కనిపిస్తాయి. అక్కడక్కడ దక్షిణాది పదాలు కూడా ఈ భాషలో మిళితమైపోయాయి. లిపి లేనందున ఆయా ప్రాంతీయ భాషలలోనే వాఘ్రిబోలీని రాసుకుంటున్నారు. ఈ భాషని బవ్రి, బవారి అని కూడా పిలుస్తారు. ఇది ఇతర గిరిజన భాషలైన భిల్, వాగ్ది, బవూరియాలకు సోదరభాషగా దగ్గరగా ఉంటుంది.

షికారీలు తమలో తాము మాట్లాడుకునేటప్పుడు వాఘ్రిబోలీ లోనే మాట్లాడుకుంటారు. ఏ ఇద్దరు షికారీలు ఎదురు పడినా తమ మాతృభాషలోనే పలకరించుకుంటారు. వ్యాపార సందర్భాలలోనూ, ఇతరులతోనూ ఆయా ప్రాంతీయ భాషల్లో మాట్లాడుకుంటారు. కర్ణాటకలోని

హక్కిపిక్కీలు, మహారాష్ట్రలోని పార్థీలు ఉన్నత చదువులు చదువుకుని దేశ విదేశాలలో సాఫ్ట్ వేర్, సి.ఏ వంటి ఉన్నత ఉద్యోగాలు చేసుకుంటూ, యూరప్, సూడాన్ వంటి ఆఫ్రికా దేశాలలో కూడా కేశతైలాల వ్యాపారాలు చేస్తూ ఆంగ్లం వంటి విదేశీ భాషలు కూడా మాట్లాడుతున్నారు.

7) భాషాభివృద్ధి:

నేడు ప్రపంచంలో మనుగుడలో ఉన్న 7111 భాషలను శాస్త్రీయంగా విశ్లేషించగా డాక్టర్ గోర్డాన్ అనే భాషా శాస్త్రవేత్త వాఘ్రిబోలీకి ఇండో-ఆర్యన్, ఇండో ఇరానీయన్, ఇండో-యూరోపియన్ భాషలతో సారూప్యత ఉన్నట్లు నిర్ధారించారు. డాక్టర్ వర్మ అనే భారతీయ పరిశోధకుడు 1973లో వాఘ్రిబోలీకి రాజస్థానీ, గుజరాతీ భాషలతో బలమైన బంధం ఉందని నిరూపించాడు. ఇదే అభిప్రాయాన్ని మరో భాషా శాస్త్రవేత్త డాక్టర్ పీటర్సన్ 2002లో బలపరిచాడు. మరో భారతీయ భాషా పండితుడు డాక్టర్ శిరోమణి 1889వ సంవత్సరంలో ఇలా అభిప్రాయపడ్డాడు 'రాజస్థానీ, గుజరాతీల తోనే కాక మరాఠీ భాషతో కూడా వాఘ్రిబోలీకి అవినాభావ సంబంధం ఉంది. అంతేకాక ద్రవిడ భాషలయిన తెలుగు, తమిళ, కన్నడ భాషలతో కూడా సంబంధం బాంధవ్యాలు ఉన్నాయి'.

ఇలా వీరు ఉత్తర, దక్షిణ, వాయువ్య, మధ్య భారత దేశంలోని వివిధ భాషలన్నీ తమలో కలుపుకొని సరికొత్త సంకరభాషగా లిపిలేని వాఘ్రిబోలీ భాషను సృష్టించారు. సింగ్ అనే మరో భారతీయ భాషావేత్త 1998లో ఈ భాషను గురించి ఇలా అన్నారు, 'వీరు అనేక జాతుల, భాషల, సంస్కృతుల ప్రజలతో దేశమంతటా సంబంధాలు కలిగి ఉన్నందున అద్భుతమైన తెలివితేటలు, ప్రజా సంబంధాలు నేర్చుకుని, తమ భాషకి మౌఖికంగానే నిండుతనాన్ని సాధించుకున్నారు'.

8) మాటకారులు:

తమ వ్యక్తిగత విషయాలను, వ్యాపార రహస్యాలను వాఘ్రిబోలీలో మాట్లాడుకోవడం వీరి ప్రత్యేకత. ఇతరులతో ఎవరు ఏ భాష వారైతే ఆ భాషలోనే మాట్లాడే మాటకారులు వీరు. ప్రతి షికారీ కనీసం రెండు, మూడు భాషలు మాట్లాడే నైపుణ్యం కలిగి ఉండటం వీరి బతకనేర్చిన తనానికి, బహుభాషా నేర్పరితనానికి నిదర్శనం. దీనినే 'బైలింగ్వలిజం' (Bilingualism) అంటారు. చదువుకుంటున్న కొద్దిమంది పిల్లలు ఏ రాష్ట్రంలోని వారు ఆ రాష్ట్ర అధికార భాషలోనే చదువుకుంటున్నారు. అయినా ఇంటిదగ్గర, బంధువులతో మాత్రం తమ తల్లి భాషలోనే విధిగా మాట్లాడుకుంటారు. లిపిలేని ఈ భాషకు చక్కటి లిపి ఏర్పరచవలసిన బాధ్యత భాషావేత్తలకు,

పరిశోధకులకు, ప్రభుత్వానికి ఉందని గుర్తించాలి. మారుతున్న నాగరికత వలన లిపిలేని భాషలు అంతరించే ప్రమాదం ఉంది. ఒక భాష అంతరిస్తే ఆ జాతి చరిత్రే కాదు, మానవ చరిత్రలో కొంత భాగం కనుమరుగైనట్లేనని గుర్తించాలి.

లిపి లేని ఈ భాషకి పుస్తకాలు, పత్రికలు లేకపోవడం సహజమే. కనీసం రేడియో, టెలివిజన్ పరిచయ కార్యక్రమాలు కూడా లేకపోవడం శోచనీయం. సుదీర్ఘకాలంగా శతాబ్దాల తరబడి పరాయి ప్రాంతాలలో నివసిస్తు న్నందున కొత్త తరం పికారీలు తమ మూలాలను మరిచిపోయి తాము ఎవరమో కూడా చెప్పుకోలేని దారుణమైన పరిస్థితిలో ఉన్నారు. వీరి సంస్కృతి చరిత్రలపై సమగ్రమైన పరిశోధన ఇంతవరకు జరగకపోవడమే దీనికి ప్రధాన కారణంగా భావించాలి.

9) వాఘ్రిబోలీకి దక్కిన గౌరవం:

సంస్కృత మూలాలతో రాజస్థానీ గుజరాతీలను కలగలుపుకుని వాఘ్రిబోలీ భాష పుట్టింది. భారత ప్రభుత్వం ఈ భాషను గుర్తించి "ISO 639-3 vgr" అనే సాంకేతిక సంఖ్యను అధికారికంగా ప్రకటించింది. దీనితో వాఘ్రిబోలీకి ఒక గుర్తింపు దక్కిందని సంతోషించవచ్చు, కానీ లిపిని ఏర్పరచి ఈ భాషని శాశ్వతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

10) వాఘ్రిబోలీ భాషా స్వరూపం:

వాఘ్రిబోలి రెండు రకాలైన నామవాచకాలను కలిగి ఉంది. అవి 1.పుంలింగం, 2.స్త్రీ లింగం. నపుంసక లింగం లేదా తటస్థ లింగాన్ని సాధారణంగా వీరు పురుష లింగం లోనే పలుకుతారు.

11) వాఘ్రీబోలి పదసంపద:

1) వాఘ్రిబోలీలో సంస్కృత పదజాలం:

	వాఘ్రి	సంస్కృతం	తెలుగు
1)	ఆగిణి	అగ్ని	నిప్పు
2)	హత్తి	హస్తి	ఏనుగు
3)	నార్కేల్	నారికేళం	కొబ్బరి
4)	వాందర్	వానరం	కోతి
5)	ఇండూ	అండం	గ్రుడ్డు
6)	వాయిరో	వాయువు	గాలి

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

7)	ధాన్	ధాన్యం	గింజలు
8)	ఆమ్లి	ఆమ్లం	పులుపు
9)	ఆంగ్లి	అంగుళి	వ్రేలు
10)	కీడూ	కీటకం	పురుగు
11)	వాఘ్	వ్యాఘ్రం	పులి
12)	అందార్	అంధకారం	చీకటి
13)	హాత్	హస్తం	చెయ్యి
14)	తారో	తార	చుక్కలు
15)	హర్ణ్	హరిణం	జింక
16)	టీకమ్	తిలకం	బొట్టు
17)	ధోళ్	ధవళం	తెలుపు
18)	తేల్	తైలం	నూనె
19)	ధయర్	దైవం	దేవుడు
20)	గామ్	గ్రామం	ఊరు

ఇలా వందలాది సంస్కృత పదజాలం అపభ్రంశరూపంలో వాఘ్రిబోలీలో ఒదిగి ఉంది.

2) వాఘ్రిబోలీలో హిందీ పదజాలం:

	వాఘ్రి	హిందీ	తెలుగు
1)	ఘరే	ఘర్	ఇల్లు
2)	మక్కీ	మఖ్ఖీ	ఈగ
3)	ఆఠ్	ఆట్	ఎనిమిది
4)	లాల్	లాల్	ఎరుపు
5)	లంబో	లంబా	పొడవు
6)	కోన్	కౌన్	ఎవరు
7)	పాంఛ్	పాంచ్	ఐదు
8)	ఏక్	ఏక్	ఒకటి

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

9)	ఫేట్	పేట్	పొట్ట
10)	జరాసు	జరా	కొంచెం
11)	ఇండు	అండా	గ్రుడ్డు
12)	దాడి	దాడి	గడ్డం
13)	షక్రో	షక్కర్	చక్కెర
14)	దోభీ	దోబీ	చాకలి
15)	కామ్నా	కామ్	పని, చాకిరి
16)	తోతో	తోతా	చిలుక
17)	చీటీ	చీంటియా	చీమ
18)	పీప్	పీప్	చీము
19)	హాడి	సాడి	చీర
20)	బోలో	బోల్	చెప్పుట

ఇలా అనేక పదాలు యధాతథంగానూ, కొద్దిపాటి మార్పులతోనూ హిందీ నుండి వాఘ్రిబోలీ లోనికి తద్భవాలుగా, తత్సమాలుగా మారాయి.

3) వాఘ్రిబోలీలో కన్నడ పదజాలం:

	కన్నడ	తెలుగు
1)	బెల్లదన్న	బెల్లపు నైవేద్యం
2)	ఛట్టిపూజ	చిన్నపిల్లలకు చేసే తంతు
3)	హక్కిపిక్కి	పిట్టల్ని పట్టుకునే వాడు
4)	తీకం ధారిణి	బొట్టుపెట్టుకున్న మహిళ
5)	గోత్రి	దగ్గర బంధువు
6)	పాశబలె	విసరువల
7)	తిప్పేగుండి	ఆవుపేడ
8)	కలింగర	పుచ్చకాయ
9)	కలుంగుర	కాలి మెట్టెలు

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

10)	గల్లీదేవి	కులదేవత
11)	ఉడితుంబి	పెళ్ళికూతురు
12)	సోమిబువ్వ	బెల్లపు అన్నం
13)	హెండ	సారాయి
14)	హరివాణ	పెద్ద వంటపాత్ర
15)	బిడరా	డేరా
16)	చురుమిరి	పప్పుల మిక్చర్
17)	గిర్మిట్	బొరుగుల మిక్చర్
18)	ఖజ్జాయం	తీపి వస్తువులు
19)	పంచబొట్ను	ఐదువేళ్ళతో బొట్టు పెట్టుట
20)	వీల్యశాస్త్ర	వివాహ నిశ్చితార్థం

ఇవన్నీ వాఘ్రిబోలీలో కనిపిస్తున్న కన్నడ పదజాలం. నా ప్రధాన సిద్ధాంత గ్రంథంలో ఇలాంటి అనేక పదాలను సేకరించడం జరిగింది.

4) వాఘ్రిబో లీలో తెలుగు పదాలు:

	వాఘ్రిబో లీ	**తెలుగు**
1)	అంబల్	అంబలి
2)	నద్ది	నది
3)	కరిపాక్	కరివేపాకు
4)	కర్పూర్	కర్పూరం
5)	కమ్మల్	కమ్మలు
6)	కుంకం	కుంకుమ
7)	గంటో	గంట
8)	గిన్ని	గిన్నె
9)	దిబ్బో	గుట్ట
10)	చెంబు	చెంబు

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

11)	డుముకు	డోలు, వాయిద్యం
12)	తెల్వి	తెలివి
13)	తొట్టి	తొట్టె
14)	నేర్	నేరుగా
15)	పిండి	పిండి
16)	పుట్టో	పుట్ట
17)	బండి	బండి
18)	బల్పం	బలపం
19)	బల్లి	బల్లి
20)	సుత్తి	సుత్తి

ఇలా అనేక తెలుగు పదాలు నేరుగాను, కొద్దిపాటి మార్పులతోనూ వాఘ్రిబోలీలో కనిపిస్తాయి.

5) వాఘ్రిబోలీలో తమిళ పదజాలం:

	వాఘ్రిబోలీ	**తమిళం**
1)	సామిమూట్టై	దేవతా వస్తువుల మూట
2)	సిలంబమ్	కర్రసాము
3)	కురువికారన్	పిట్టలు పట్టేవాడు
4)	నరికారన్	నక్కలుపట్టే వాడు
5)	ఊసికారన్	సూదులు అమ్మేవాడు
6)	తిరిప్పవన్	తిరుగుబోతు
7)	నాడోడి	దేశదిమ్మరి
8)	పిచ్చైకారన్	భిక్షగాడు
9)	పచ్చైకుత్తు	పచ్చబొట్టు
10)	ముయళ్ పేట్టై	కుందేళ్ళపేట
11)	నారి	నక్క
12)	కిళి	చిలుక

13)	వొర్రి	చేపలు, ఎలుకలు పట్టే వల
14)	సురుక్కు	గొంతు బిగుసుకునే వల
15)	సూల్చి	పెద్దవల
16)	ఉంటైవిల్	ఉండేలు
17)	చుండువిల్	ఒడిశెల
18)	కాగం	కాకి
19)	వేట్టైకారన్	వేటగాడు, షికారీ
20)	సాపాటు	భోజనం

తమిళనాడులో జీవించే షికారీల భాషలో ఈ పదాలు విరివిగా దొర్లుతున్నాయి. అలా ఏ ప్రాంతీయభాషా సమాజానికి దగ్గరగా ఉంటే ఆయా భాషల్ని తమలో కలుపుకుని తమ భాషకి నిండుతనాన్ని సాధిస్తున్నారు. వాఘ్రిబోలీకి లిపి, వ్యాకరణాన్ని సృష్టిస్తే నేడు భారతదేశంలో అధికారిక గుర్తింపు పొంది ఉన్న ఏ భాషకూ తీసిపోని విధంగా అభివృద్ధి చెందగలదని ఆశించవచ్చు.

12) ముగింపు:

ఇంకా వాఘ్రిబోలీలో గుజరాతీ, రాజస్థానీ, మరాఠీ, సింధీ, పార్సీ భాషా పదజాలం మిళితమై ఉంది. అనేక ఆంగ్ల పదాలను కూడా వీరు తమ భాషలో కలుపుకుని మాట్లాడుతున్నారు. ఇలా బహుభాషల మిళితమైన వాఘ్రిబోలీకి త్వరలోనే లిపి ఏర్పడుతుందని ఆశిద్దాం.

ఆధార గ్రంథాలు:

1)రాజసైనికులు-షికారీలు, ఆచార్య యం. రామనాథం నాయుడు.

2)దక్షిణ భారతీయ జానపద పదకోశం(షికారీలు) 2011, ఆచార్య యం. రామనాథం నాయుడు.

3)నక్కలజాతి-ఒక పరిచయం 'మిసిమి' (2017), సి. చక్రపాణి.

4)జిప్సీలు, ఆచార్య జిప్సీ ఆదినారాయణ.

5)సంచార జాతులు, చిర్రావూరు నాగభూషణాచార్యులు.

6)భారతీయ గిరిజనులు, నదీంహస్ సైన్.